విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు అవసరం

- ప్రొ. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. శివాజీ
- క్రీడామైదానంలో క్రీడలు ప్రారంభం

వర్సిటీ పరిధిలోని క్రీడామైదానంలో జరిగిన క్రీడల ప్రారంభంలో డా.శివాజీ , తదితరులు

వ్యవసాయ యూనివర్సిటీ, నవంబర్ 19 : క్రీడలు విద్యార్థులకు మానసికోల్లాసాన్నిస్తాయని, విద్యతోపాటు క్రీడలు అవసరమని ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. శివాజీ అన్నారు. మంగళవారం వర్సిటీ పరిధిలోని క్రీడామైదానంలో క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి చురుకుగా తనకు ఆసక్తి గల పోటీ స్ఫూర్తితో పాల్గొనాలని సూచించారు. పోటీల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల మధ్య స్నేహ భావం ఏర్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. చక్కని ప్రతిభను కనబర్చిన విద్యార్థులు జాతీయ పోటీలకు ఎంపికయ్యే అవకాశం ఉందన్నారు. రాజేంద్రనగర్ కళాశాల డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్ డా.జెల్లా సత్యనారాయణ మాట్లాడుతూ.. క్రీడల ద్వారా విద్యార్థు ల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మస్థైర్యం పెంపొందుతాయని సూచించారు. క్రీడల్లో గెలుపోటములు ముఖ్యం కాదని , పాల్గొనడం , ప్రతిభను నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఇది చక్కని వేదిక అన్నారు. డీన్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ డా.విజయలక్ష్మి , అసోసియేట్ డీన్ , డా. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ .. విద్యార్థులు అంకిత భావంతో క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. క్రీడలు క్రమశిక్షణ , జట్టు స్ఫూర్తి , సమగ్రఅభివృద్ధికి తోడ్పడుతాయని అన్నారు. సృజనాత్మకతను , ప్రతిభను కనబర్చేందుకు ఇది మంచి అవకాశమని యూనివర్సిటీ అబ్జర్వర్ , ఫిజికల్ డిపార్టుమెంట్ హెడ్ డా. సురేశ్ అన్నారు. అంతకు ముందు విద్యార్థులతో ప్రతిజ్ఞ, శాంతి కపోతాలు ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. విశ్వవిద్యాలయం పరిధిలోని ఆయా జిల్లాల 11 కళాశాలలనుంచి విద్యార్థినీ విద్యార్థులు దాదాపు 460 మంది పాల్గొన్నారు. బాలురకు 10, బాలికలకు 9 ఈవెంట్లు జరగనున్నాయి.

100 శాతం పూర్తయ్యే వరకు సమగ్ర సర్వే

19వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా

యూసుఫ్‌గూడ సర్కిల్‌లో సర్వే చేపడుతున్న ఎన్యూమరేటర్లు

జూబ్లీహిల్స్, నవంబర్ 19 : జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే లక్ష్యాన్ని చేరేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వివిధ కారణాలతో వివరాల సేకరణ ఆలస్యం కావడంతో ముందుగా ప్రకటించిన ప్రకారం నవంబర్ 20 వరకు ముగించాల్సిన సర్వే మరికొన్ని రోజులు కొనసాగనుంది. సమగ్ర కుటుంబ సర్వే 100 శాతం పూర్తయ్యే వరకు కొనసాగు తుందని 19వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా తెలిపా రు. యూసుఫ్‌గూడ సర్కిల్‌లో 60 శాతం సర్వే పూర్తయినట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ 19వ సర్కిల్ పరిధిలోని యూసుఫ్‌గూడ, వెంగళరావునగర్, రహ్మత్ నగర్, ఎర్రగడ్డ, బోరబండ డివిజన్‌లలో 84 వేల ఆవాసాలలో జీహెచ్ఎంసీ బృందాలు సర్వే నిర్వహిస్తున్నాయి. ఆయా వార్డుల పరిధిలోని 690 ఎన్యూమరేషన్ బ్లాక్‌లలో ప్రతి ఇంటికీ వెళ్ళి సర్వే నిర్వహిస్తున్నారు. ఒక ఎన్యూమరేటర్ 150 ఇళ్ళను సందర్శించాల్సి ఉండగా ముందుగా స్టిక్కర్లు వేసి.. సర్వేకు మరోసారి వెళ్ళడం.. కొన్ని గృహాలు తాళం వేసి ఉండడం.. మధ్యలో రెండు రోజులు సర్వే సిబ్బంది ఓటరు నమో దు విధుల్లో పాల్గొనడం వంటి కారణాలతో నేటితో ముగించాల్సిన సర్వే ఇంకా పూర్తికాలేదు. కాగా సమగ్ర కుటుంబ సర్వే వంద శాతం పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు వెల్లడించారు.

బీఈ కోర్సుల పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 19: ఓయూ పరిధిలోని బీఈ కోర్సుల పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొ. శశికాంత్ తెలిపారు. బీఈ (ఏఐసీటీఈ) బ్రిడ్జి కోర్సు సెమిస్టర్ల మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామన్నారు. విద్యార్థులు తమ మెమోను రెండు వారాల తర్వాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. రివాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి 25వ తేదీలోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రూ.200 అపరాధ రుసుంతో 26 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి 26వ తేదీలోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని ప్రొ. శశికాంత్ పేర్కొన్నారు.

హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల పరీక్షా తేదీలు ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 19: ఓయూ పరిధిలోని హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల (బీహెచ్ఎంసీటీ, బీసీటీసీఏ) పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొ. శశికాంత్ తెలిపారు. ఈ కోర్సుల మొదటి, మూడు, ఐదో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈ నెల 30 నుంచి, ఆరో సెమిస్టర్ మేకప్ పరీక్షలను ఈ నెల 20వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

దొంగలు దొరికారు

నలుగురు అరెస్ట్.. బంగారం, నగదు స్వాధీనం

బంజారాహిల్స్, నవంబర్ 19: పనిచేస్తున్న ఇంటిలోనే చోరీకి పాల్పడిన ఘటనలో పరారీలో ఉన్న వాచ్‌మన్‌తో పాటు అతడికి సహకరించిన మరో ముగ్గురు నిందితులను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. మంగళవారం జూబ్లీహిల్స్ పీఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ వివరాలను వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన రేవు సురేశ్ (30) జూబ్లీహిల్స్ రోడ్ నం.54లో నివాసముంటున్న సాహితీ లక్ష్మీనారాయణ కోడలు అఖిలారెడ్డి ఇంట్లో వాచ్‌మన్‌గా పనిచేశాడు. అఖిలారెడ్డి తన కుటుంబసభ్యులతో కలిసి గత జూలై నెలలో బెంగళూరుకు వెళ్లారు. ఇంటిని జాగ్రత్తగా చూసుకోవాలని, క్లీనింగ్ పనులు చేయించాలని వాచ్‌మన్ సురేశ్‌తో చెప్పింది. అఖిలారెడ్డి మామ సాహితీ లక్ష్మీనారాయణ తదితరులు జైల్లో ఉండటం, ఇతర వ్యక్తులు ఎవరూ ఆ ఇంటికి రాకపోవడాన్ని గుర్తించిన సురేశ్.. తన స్నేహితులతో కలిసి చోరీకి ప్రణాళిక వేసుకున్నాడు. కాకతీయ హిల్స్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్న తన బంధువులు అవిటి పల్లారావు అలియాస్ పల్లయ్య(52), చంద్రా నాయక్ తండాలో ఉంటున్న తొటి సుబ్బారావును పిలిపించాడు. వారు ముగ్గురూ కలిసి అఖిలారెడ్డి ఇంట్లోకి ప్రవేశించి పెద్ద ఎత్తున బంగారం, వజ్రాభరణాలను తస్కరించారు. వాటిలో కొన్నింటిని అమ్ముకుని తమ సొంత ఊరిలో ఇండ్ల మరమ్మతులు చేసుకున్న నిందితులు మరికొన్ని ఆభరణాలు దాచేసుకున్నారు. కాగా, బెంగళూరు నుంచి ఇటీవల తిరిగి వచ్చిన అఖిలారెడ్డి ఇంట్లోకి వెళ్లి చూడగా చోరీ జరిగినట్లు తేలింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పరారీలో ఉన్న ముగ్గురు నిందితులతో పాటు చోరీ సొత్తును కొనుగోలు చేసిన వెంకటగిరికి చెందిన వ్యాపారి యోగేశ్ శాంతిలాల్‌ను మంగళవారం అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.5.97లక్షల నగదుతో పాటు బంగారాన్ని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

చిన్నారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కల్పన, తదితరులు

ర్యాగ్ పిక్కర్స్‌కు పక్కా గృహాలు ఇవ్వాలి

ఖైరతాబాద్, నవంబర్ 19: మూసీనది సుందరీకరణలో గుడిసెలను కోల్పోతున్న ర్యాగ్ పిక్కర్స్‌కు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని డీబీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రజావాణిలో ప్లానింగ్ కమిషన్ చైర్మన్ చిన్నారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన మాట్లాడుతూ.. గత 30 ఏండ్లుగా వ్యర్థాలు ఏరుకొని జీవించే ర్యాగ్ పిక్కర్స్‌కు సంబంధించిన 150 కుటుంబాలు అఫ్జల్‌గంజ్ శివాజీ బ్రిడ్జి వద్ద గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని, కొందరు ప్రైవేట్ వ్యక్తులు వారి వద్ద ప్రతి నెల అక్రమంగా కిరాయి వసూలు చేస్తున్నారని, చెల్లించని వారిపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం వారు నివసిస్తున్న గుడిసెలకు రెడ్ మార్క్ చేయడంతో భయాందోళనలో ఉన్నారని, వారికి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ నాయకులు శంకర్, హరిబాబు, భూలక్ష్మి, సువర్ణ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

వాటర్ పైప్‌లైన్లకు మరమ్మతులు

జూబ్లీహిల్స్, నవంబర్ 19: జలమండలి జూబ్లీహిల్స్ సెక్షన్‌లో నీటి లీకేజీలను గుర్తించిన సంబంధిత అధికారులు తక్షణ మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టడమే కాకుండా నీటి సరఫరాను పునరుద్ధరించి వినియోగదారులకు అసౌకర్యం కలుగకుండా చూశారు. మంగళవారం రాత్రి యూసుఫ్‌గూడ డివిజన్, వెంకటగిరిలోని వాటర్ ట్యాంక్ కార్యాలయంలో వాటర్ పైప్‌లైన్లకు లీకేజీలు కావడంతో సమయస్ఫూర్తితో స్పందించిన సిబ్బంది యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టారు. ఈ సాంకేతిక కారణాలతో యూసుఫ్‌గూడ డివిజన్ శ్రీకృష్ణానగర్ ఏ బ్లాక్‌లో స్వల్ప వ్యవధిలో నీటి సరఫరా నిలిచిపోయిందని స్థానికులు తెలిపారు. జీఎం హరిశంకర్ ఆదేశాలతో జూబ్లీహిల్స్ సెక్షన్ మేనేజర్ బి. వెంకటేశ్ ఆధ్వర్యంలో జలమండలి సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టారు.

ప్రజలందరూ సుఖసంతోషంగా ఉండాలని చండీ హోమం

చండీ హోమానికి హాజరైన బీఆర్ఎస్ నేత కార్తీక్‌రెడ్డి, తదితరులు

శంషాబాద్ రూరల్, నవంబర్ 19 : తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషంగా ఉండాలని బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి అన్నారు. మంగళవారం శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బుర్కుంట సతీశ్ స్వగృహంలో చండీహోమం నిర్వహించారు. దీనికి ఆయన హాజరై మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వివరించారు. కార్యక్రమంలో షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, చిన్న గండు రాజేందర్, గుంటి చరణ్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రుద్రయాగ సహిత నవచండీ యాగం..

*బంజారాహిల్స్, నవంబర్ 19 :*బంజారాహిల్స్ రోడ్ నం.14లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రివద్ద ఉన్న శ్రీ విజయగణపతి ఆలయంలో రుద్రయాగ సహిత నవచండీ మహాయాగాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నా రు. ఈనెల 11న ప్రారంభమయిన యాగంలో భాగంగా మంగళవారం సాయంత్రం చంద్రమౌళీశ్వరస్వామికి అభిషేకం, తదితర పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణుభట్ల ఆంజనేయ చయనులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించండి..

మణికొండ, నవంబర్ 19 : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు లో గత కొన్నిరోజులుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన నిధులను కేటాయించాలని వార్డు కౌన్సిలర్ శైలజ కోరారు. ఈ మే రకు మంగళవారం ఆమె.. కమిషనర్ ప్రదీప్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎంప్లాయీస్ కాలనీలో గత కొన్నిరోజులుగా నీటి నిల్వ కోసం సంపు నిర్మాణం చేపట్టాలని గతం లోనూ అధికారులను కోరినట్లు తెలిపారు. కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన తర్వాత అవసరాల కోసం నీళ్ల సరిపోవడం లేదని, రాబోయే కౌన్సిల్ సమావేశంలో తమ వార్డులో అవసరమైన పనుల కోసం నిధులు కేటాయించేందుకు చొరవచూపాలని కోరా రు. గోవర్ధన్‌రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

ఆగ్నిప్రమాద బాధితులకు సరుకులు పంపిణీ

జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని గురుబ్రహ్మనగర్ బస్తీలో అగ్ని ప్రమాద ఘటనలో తీవ్రంగా నష్టపోయిన కుటుంబాలకు స్థానిక కార్పొరేటర్ వెల్లండ వెంకటేశ్ బాసటగా నిలిచారు. ప్రమాదంలో గుడిసెలు దగ్ధం అయిన వారికి బియ్యం, కిరాణా సామగ్రిని అందజేశారు.

– బంజారాహిల్స్, నవంబర్ 19

ఇందిరా గాంధీకి ఘన నివాళి

జూబ్లీహిల్స్, నవంబర్19: దేశ మాజీ ప్రధాని, స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి ని పురస్కరించుకుని మంగళవారం రహ్మత్‌నగర్ డివిజన్, ఎస్‌పీఆర్ హిల్స్‌లో ఇందిరా గాంధీ విగ్రహానికి కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పూ లమాలలు వేసి నివాళులర్పించారు. పేదలు, మహిళల అభ్యున్నతికి ఇందిరా గాంధీ విశేషంగా కృషి చేశారని తెలిపారు.

- వెంగళరావునగర్ : వెంగళరావునగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వెంగళరావునగర్‌లో మాజీ ప్రధాని, దివంగత ఇందిరమ్మ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవిశేఖర్ రెడ్డి , స్థానికులు పాల్గొన్నారు.

సహకార బ్యాంక్ చైర్మన్ రామ్‌దాస్ కుమారుడు మృతి

బండ్లగూడ, నవంబర్ 19: గండిపేట మండల పరిధిలోని హైదర్‌షాకోట్ సహకార బ్యాంక్ చైర్మన్ రామ్‌దాస్ ముదిరాజ్ కుమారుడు రవి ముదిరాజ్(31) అనారోగ్యంతో మృతి చెందాడు. రవికి భార్య , కుమారుడు ఉన్నారు. ఈ ఘటనతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకు న్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పటోళ్ల కార్తీక్ రెడ్డి , తదితరులు మృతదేహం వద్ద నివాళులర్పించారు.

ఉపాధి, విద్యకు ఐఏబీ దోహదం

కార్యక్రమంలో బ్రోడరిక్, వాటర్‌సన్ తదితరులు

ఖైరతాబాద్, నవంబర్ 19: విద్య, ఉపాధి, పారిశ్రామిక రంగంలో భాగస్వామ్యం కోసం యూనివర్సిటీ ఆఫ్ ఈస్ట్ లండన్ ఇండస్ట్రీ అడ్వయిజరీ బోర్డు(ఐఏబీ) దోహదపడుతుందని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ అమండా జె.బ్రోడరిక్ తెలిపారు. మంగళవారం హోటల్ తాజ్ దక్కన్‌లో జరిగిన ఐఏబీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డీన్ రాబ్ వాటర్‌సన్, ఉపాధ్యక్షులు వెన్నెస వర్వాస్‌తో కలిసి మాట్లాడారు. పరిశ్రమ పాఠ్యాంశాలతోపాటు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడంలో ఐఏబీ కృషి చేస్తుందన్నారు.

డిగ్రీ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 19 : ఓయూ పరిధిలోని అన్ని డిగ్రీ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ గడువు పొడిగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొ.శశికాంత్ తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ, బీఎస్సీ ఆనర్స్, బీబీఏ, బీఎస్‌డబ్ల్యూ కోర్సుల మొదటి సెమిస్టర్ రెగ్యూలర్ పరీక్షా ఫీజును ఈనెల 21 లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని, రూ.500 అపరాధ రుసుంతో 23వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని, ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

రెండవ ఏఎన్ఎం సంఘం కార్యవర్గం

హిమాయత్‌నగర్, నవంబర్ 19: రెండవ ఏఎన్ఎం సంఘం నూతన కమిటీ ఎన్నికైంది. మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో నూతన కమిటీ వివరాలను ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ ప్రకటించారు. సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా తోట రామాంజనేయులు, రాష్ట్ర అధ్యక్షురాలిగా జక్కుల పద్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బోయిని శ్యామల, ఉపాధ్యక్షులుగా వనజ, పద్మ, బాల నాగమ్మ, రజిత, సంతోషి, సుమతి, రాజేశ్వరి, జాన్సీ, కృష్ణవేణి, అలేఖ్య, సహాయ కార్యదర్శులుగా జయమ్మ, సరోజ, గోపక్క, హరతి, లత, పార్వతి, ఫర్వీన్, రాణి, సంధ్య, స్కైలాబ్ రాణి, కోశాధికారిగా రాజేశ్వరి ఎన్నికైయ్యారు. నరసింహ మాట్లాడుతూ.. రెండవ ఏఎన్ఎంలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతోపాటు సమానపనికి సమాన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

డివైడర్‌పైకి ఎక్కిన కారు

బంజారాహిల్స్ : బంజారాహిల్స్ రోడ్ నం.3లో మంగళవారం ఉదయం అతివేగంతో వచ్చిన కారు అదుపుతప్పి డివైడర్ మీదకు ఎక్కింది. కారులో డ్రైవర్‌తో పాటు మరో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదంలో ఎవరికీ గాయా లు కాలేదని, నిద్రమత్తుతో కారు నడిపిస్తున్న క్రమంలో ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు.

మీర్జాగూడకు అత్యధిక నిధులు కేటాయిస్తాం

నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్

అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్

మణికొండ, నవంబర్ 19 : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మీర్జాగూడ గ్రామానికి అత్యధిక నిధులు కేటాయించి.. సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్‌పర్సన్ నాగపూర్ణశ్రీనివాస్ అన్నారు. శంకర్‌పల్లి మండలం నుంచి ఇటీవల పంచాయతీ పాలకవర్గం పూర్తి అయిన తర్వాత మీర్జాగూడ గ్రామాన్ని నార్సింగి మున్సిపాలిటీలో విలీనం చేస్తూ సర్కారు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే గ్రామానికి చెందిన అన్ని రికార్డులను మున్సిపాలిటీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కాగా .. మంగళవారం మేనేజర్ యోగేశ్, కార్యదర్శి శ్యాంసుందర్‌రెడ్డి, స్థానిక శానిటేషన్ సిబ్బందితో కలిసి ఆమె ప్రత్యేక సమావేశాన్ని మీర్జాగూడ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఇన్నాళ్లు గ్రామపంచాయతీగా కొనసాగుతూ మున్సిపాలిటీలో విలీనమైన గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఎలాంటి సమస్యలున్నాయంటూ మాజీ సర్పంచ్ రవీందర్‌గౌడ్‌ను అడిగి వివరాలు సేకరించారు. తాగునీటి సమస్య, విద్యుత్ దీపాల ఏర్పా టు, రహదారుల నిర్మాణాలు, చెత్త సేకరణ సమస్యలున్నాయని ఆయన చైర్‌పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు స్పందించిన ఆమె అధికారులతో చర్చించి మీర్జాగూడ వార్డుకు ప్రత్యేకంగా అధిక నిధులను కేటాయించేలా ప్రణాళికలు రూపొందించాలని కోరారు. త్వరలోనే గ్రామానికి తాగునీటిని అందించేందుకు జలమండలిశాఖ అధికారులతో కలిసి గ్రామంలో పర్యటిస్తామని చైర్‌పర్సన్ వెల్లడించారు. మున్సిపాలిటీకి చెందిన అన్నిశాఖల అధికారులతో కలిసి త్వరలోనే గ్రామంలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి నిధులు కేటాయించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా స్కూల్ వార్షికోత్సవం..

బంజారాహిల్స్ రోడ్ నం. 7లోని మెరిడియన్ స్కూల్ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ దర్శకుడు నాగ్ అశ్విన్, వీ హబ్ సీఈవో సీత ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు దర్శకుడు నాగ్ అశ్విన్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ నిషి రాణా, ఫౌండర్ బుట్టా రేణుక, నీలకంఠం బుట్టా పాల్గొన్నారు. *– బంజారాహిల్స్*

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

జూబ్లీహిల్స్, నవంబర్ 19: విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు, ఇతర నిర్వహణ పనుల కారణంగా బుధవారం వివిధ 11 కేవీ ఫీడర్ల పరిధిలోపి పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు బంజారాహిల్స్ సీబీడీ ఏడీఈ గోపి ఒక ప్రకటనలో తెలిపారు. అయ్యప్ప సొసైటీ సబ్‌స్టేషన్ హైటెక్ థియేటర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు.. ఇమేజ్ గార్డెన్, సిలికాన్ వ్యాలీ ఫీడర్‌ల పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వర కు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ సబ్‌స్టేషన్, జూబ్లీహిల్స్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, రోడ్ నంబర్-22 సబ్‌స్టేషన్, యుకో బ్యాంక్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు.

రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ సేవలు భేష్

రోటరీ డిస్ట్రిక్ట్- 3150 గవర్నర్ శరత్ చౌదరి

బంజారాహిల్స్, నవంబర్ 19: రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో ఈ ఏడాది రూ.6కోట్ల విలువైన సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలనే లక్ష్యాన్ని నిర్ణయించుకోవడం అభినందనీయమని రోటర్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ -3150 గవర్నర్ శరత్ చౌదరి అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ చేపట్టిన సామాజిక కార్యక్రమాలు పరిశీలించేందుకు మంగళవారం ఆయన.. నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. మొదట బీజేఆర్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించడంతోపాటు కొండాపూర్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ జెనటిక్స్ కేంద్రంలో ఏర్పాటు చేసిన స్పెషల్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ సెంటర్‌ను సందర్శించారు. అనంతరం జూబ్లీహిల్స్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ సమావేశంలో మాట్లాడుతూ.. డిస్ట్రిక్ట్ 3150 పరిధిలో 108 క్లబ్స్ ఉన్నాయని, విద్య, వైద్యంతో సహా పేదలకు ఉపయోగపడే ఏడు విభాగాల్లో ప్రతియేటా సుమారు రూ.40కోట్ల విలువైన సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ చేపట్టిన కార్యక్రమాలు అందరికీ స్ఫూర్తిదాయకంగా ఉన్నాయన్నారు. నిమ్స్‌లో రూ.3కోట్ల వ్యయంతో హార్ట్ సర్జరీ యూనిట్ వల్ల ప్రతియేటా సుమారు 900మంది చిన్నారులకు గుండె సర్జరీలు చేస్తున్నారని పేర్కొన్నారు. డయాలసిస్ కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల ఆధునీకరణ, మహిళలకు, యువకులకు శిక్షణా కేంద్రాల ఏర్పాటు, తదితర కార్యక్రమాలు చేపడుతున్న రోటర్ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్‌ను అభినందిస్తున్నామన్నారు. ప్రస్తుతం ప్రతియేటా రూ.1కోటిపైపైగా విరాళాలతో సేవ చేస్తున్న క్లబ్ ఈ సంవత్సరం రూ.6కోట్ల మేర సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించుకోవడం